# అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 278 | వరంగల్ | శనివారం, 08 ఆగస్టు 2026 | పేజీలు: 6




# పెద్ది కుటుంబానికి పెద్ద సాయం

## ₹ 2.25 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించిన కేసీఆర్

### పిల్లల చదువు, కుటుంబ బాధ్యతలు పార్టీదే

### ఆదివారం నల్లబెల్లి రానున్న కేసీఆర్



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరపున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన పెద్ది కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు కేసీఆర్‌ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్ది కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పెద్ది ఇద్దరు పిల్లల పేర్లపై చెరో రూ.కోటి చొప్పన, ఆయన తల్లి అమృతమ్మ పేరుపై రూ.25 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నారు. భవిష్యత్తులో కూడా పెద్ది కుటుంబానికి, వారి పిల్లలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

*- అక్షరశక్తి, వరంగల్*

#### ఉద్యమ సహచరుడు...

తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో చురుగ్గా పనిచేశారని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో తనతో కలిసి పనిచేసిన పెద్ది పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఇకపై పెద్ది కుటుంబ సంక్షేమంతో పాటు పిల్లల చదువుల బాధ్యతలను కూడా పార్టీనే చూసుకుంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు.

4





# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఘనంగా జేఏసీ ఆవిర్భావ వేడుకలు



తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

*- అక్షరశక్తి,హైదరాబాద్*

2

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- కేసీ వేణుగోపాల్ తోనూ సమావేశం అయిన రామకృష్ణ

త్వరలో జరగనున్న వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టాన పెద్దలకు పార్టీ సీనియర్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిసారు.

*- అక్షరశక్తి, హనుమకొండ*



3

## ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడొద్దు

**ప్రజలకు అధికారుల హెచ్చరిక**

**అక్షరశక్తి,వరంగల్:** వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (WSSH)లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి ప్రస్తుతం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల కాలేదని MGM ఆస్పత్రి సూపరింటెండెంట్ స్పష్టం చేశారు. ఆస్పత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా మధ్యవర్తులు, వ్యక్తులు సంప్రదిస్తే నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించి అధికారికంగా నోటిఫికేషన్ విడుదలైన తర్వాత మాత్రమే నిర్దేశిత విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగాల భర్తీ పేరుతో మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులు చేసే ప్రచారాన్ని నమ్మవద్దని, అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ మేరకు MGM ఆస్పత్రి అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రకటన విడుదల చేశారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**అక్షరశక్తి,వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన పైండ్ల కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందగా, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి భార్యకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష





**అక్షరశక్తి,జనగామ:** జిల్లాలో అమలవుతున్న వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. రవీందర్ నాయక్ శనివారం సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలపై అధికారులతో సమీక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణ, లార్వా నిర్మూలన, ఫీవర్ సర్వేలు, అనుమానిత కేసుల గుర్తింపు, పరీక్షలు, చికిత్సను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వాణిశ్రీ, జిల్లా స్థాయి అధికారులు డా. సిద్ధార్థ రెడ్డి, డా. జి. హరికృష్ణ, డా. శ్రావ్య, వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఘనంగా జేఏసీ ఆవిర్భావ వేడుకలు**



**అక్షరశక్తి,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు, వైద్య, విద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర విభాగాల్లో సుమారు ఐదు లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, అయినప్పటికీ ఉద్యోగ భద్రత, తగిన వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2023 ఆగస్టు 23న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటైందని, గత మూడేళ్లుగా ఉద్యోగుల హక్కుల కోసం ఆత్మీయ సమావేశాలు, ధర్నాలు, నిరసనలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, వినతిపత్రాలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చలు నిర్వహించినట్లు తెలిపారు.

కాంట్రాక్టర్, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ఇంక్రిమెంట్లు, చెల్లింపు సెలవులు, ప్రసూతి సెలవులు వంటి కార్మిక హక్కులను అమలు చేయాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల





కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై వెంటనే నిర్ణయం తీసుకోకపోతే జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, కలెక్టరేట్ల ముట్టడులు, రాష్ట్రస్థాయి మహా ధర్నాలు, చలో హైదరాబాద్ వంటి దశలవారీ ఉద్యమాలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, పృధ్వీరాజ్, బక్క జడ్సన్, మురళీధర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి దోయిపడి శ్రీధర్, దుర్గం శ్రీనివాస్, సంతోష్, రాజమహ్మద్, జ్యోతి, పద్మ, విజయలక్ష్మి, క్రాంతికుమార్, సురేందర్ గౌడ్, రవికిరణ్, బాలకృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, నజీర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంలో లెజెండ్ గద్దరన్న

**హనుమకొండలో ఘనంగా గద్దర్ వర్ధతి సభ**

**అక్షరశక్తి, హనుమకొండ:** జనం సమస్యలకు జనం బాషను, జనం యాసను, భౌతికవాదాన్ని జోడించి సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టించిన గొప్ప కవి, కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాహిత్యంలో లెజెండ్ అని జననాట్యమండలి నాయకుడు సంజీవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్‌లో గద్దర్ గళం ఆధ్వర్యంలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3వ వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన ఆయన మాట్లాడారు. తరతరాలుగా దేశంలో జరుగుతున్న దోపిడి, దేశ భూస్వామ్య, పాలకుల దోపిడీకి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ తోడై దోపిడి ఎలా కొనసాగిందో, ఆ దోపిడిలో చిక్కుకున్న ప్రజలు ఎలా విలవిలలాడారో గద్దర్ ప్రతి పాటలో కనపడుతుందని అన్నారు. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, పాలకుల దోపిడి, పోలీసుల ప్రవర్తనపై ప్రజల బాషలో, పలు భాషల్లో పాడి ప్రజలను చైతన్యం చేసి ప్రజా యుద్ధానికి సిద్ధం చేసిన యుద్ధ నౌక గద్దర్ ప్రపంచంలోనే గొప్పవాడని అన్నారు. గద్దర్ అజ్ఞాతంలో ఉన్నపుడు అన్న కోసం మూడు సంవత్సరాలు ఆటో నడిపి గద్దరన్నను సాధుకున్నట్లు ఆవేదనతో మాట్లాడాడు. సాంస్కృతిక ఉద్యమంలో నిర్మాణాత్మకమైన సమస్యల గురించి గద్దర్ వ్రాశాడని, సామ్రాజ్యవాదం గురించి, అమెరికా దోపిడి గురించి రచించి పాడిన గద్దర్ కార్మికుల గురించి, కర్షకుల గురించి, మహిళల





గురించి, కూలీల గురించి, తల్లుల త్యాగం గురించి, విద్యార్థుల త్యాగాల గురించి ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా చైతన్యపరిచి తన జీవితాంతం పోరాటం చేశాడని అన్నారు.

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ..

- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- కేసీ వేణుగోపాల్ తోనూ సమావేశం అయిన రామకృష్ణ





**అక్షరశక్తి, హనుమకొండ:** త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టాన పెద్దలకు పార్టీ సీనియర్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిసారు. అనంతరం పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తో రామకృష్ణ సమావేశం అయ్యారు. అధిష్టాన పెద్దలతో భేటిలో... కాంగ్రెస్ కార్యకర్తగా, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరంగల్ నియోజక వర్గం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేస్తోన్న పనిని వివరించారు. పలు రాష్ట్రాల లో ఎన్నికల అబ్సర్వర్ గా పని చేశారు. ఎస్సీ వర్గానికి చెందిన తన కుటుంబం... తాత, తండ్రి సైతం కాంగ్రెస్ పార్టీగా విధేయుడిగా ఉన్నట్లు తెలిపారు. ఎన్ ఎస్ యూ ఐ లో సామన్య కార్యకర్తగా మొదలైన తన జీవితం... దాదాపు రెండు దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతుందని అగ్రనేతల దృష్టికి తీసుకెళ్లారు. విదేశాల్లో డాక్టర్ చదువులు చదివినా... స్వరాష్ట్ర ప్రజలకు సేవల చేయాలన్నదే తన కోరిక అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు తాను సైతం పోలీస్ కేసుల పాలై ఇంకా కోర్ట్ ల చుట్టూ తిరుగుతున్నట్టు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున యువతలో ఆశలు చిగురించాయని, తాజాగా జన్ జీ కోసం రాహుల్ చేస్తోన్న పోరాటాలు రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ వైపు నడిపిస్తున్నాయన్నారు. ఈ దిశలో దశాబ్ధానికి పైగా పార్టీ కోసం శ్రమిస్తోన్న తనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వంలో భాగమయ్యే కార్పోరేషన్ చైర్మన్ పదవి లో నైనా ప్రజలకు మరింత చేరువవుతానని తెలిపారు. పార్టీలో తన సేవల్ని గుర్తించి... మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తన పేరు కార్పోరేషన్ చైర్మన్ పదవికి 30 ముప్పై లేఖలు సిఫారసు చేశారని వినతిపత్రాన్ని అందజేశారు. హైకమాండ్ నేతలో సమావేశం తర్వాత పార్టీ హెడ్ ఆఫీస్ ఏఐసీసీ లో రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. సామాన్య కార్యకర్తలు సైతం అగ్రనాయకత్వాన్ని కలుసుకొని తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనమని, అలాంటి పార్టీలో కార్యకర్తగా కొనసాగుతున్నందుకు గర్వ పడుతున్నట్లు చెప్పారు. ఒక దళిత బిడ్డగా... రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు న్యాయం జరిగేలలా అంకితభావంతో పని చేస్తోన్నట్లు చెప్పారు.

# పెద్ది సేవలు చిరస్మరణీయం



**అక్షరశక్తి,హనుమకొండ:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) వ్యవస్థాపక సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచే వ్యవస్థాపక సభ్యుడిగా కొనసాగుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో దశదిశలా విస్తరించడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం, ఉద్యమకారులను ఏకం చేసిన తీరు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను పొందారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పెద్ది ఆకస్మిక మరణం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొన్నారు. ఉద్యమ సహచరుడిగా, ప్రజా నాయకుడిగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆత్మ హనుమకొండ జిల్లా మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మండల అధ్యక్షులు ఆకుల కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు గరిగె మురళి, జన్ను కిషన్, వీసం కరుణాకర్ రెడ్డి, గుండవేని మురళీకృష్ణ, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పెద్దన్నకు నివాళులు...

## పెద్దికి ముదిరాజ్ సంఘం నేతల నివాళులు

**అక్షరశక్తి,నర్సంపేట:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి అసువులు బాసిన ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (పెద్దన్న)కు నర్సంపేట ముదిరాజ్ సంఘం నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన తొమ్మిదో రోజు సందర్భంగా ఎన్ఆర్ఐ ముదిరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజకుమార్తో కలిసి సంఘం నాయకులు పెద్దన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శానబోయిన రాజకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన ఆయన సేవలను ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్నారు. అలాంటి ప్రజా ఉద్యమ నాయకుడు, ప్రజల కోసం నిరంతరం పరితపించిన పెద్దన్న దూరమవడం నియోజకవర్గ ప్రజలందరికీ తీరని లోటని శానబోయిన రాజకుమార్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, ముత్యాల స్వామి, పాండవుల లడ్డు, రాజేశ్వర్, వై. రాజు, రమేష్, జమాల్ దండు, చిరంజీవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ శిక్షణకు ఎల్‌బీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపిక



**అక్షరశక్తి,వరంగల్:** స్థానిక లాల్ బహదూర్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు డ్రోన్ శిక్షణకు ఎంపికయ్యారు. 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఏటీసీ-5వ క్యాంపులో భాగంగా డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎం.డి. యాసిర్ అరాఫత్, బి. మణికంఠలు డ్రోన్ శిక్షణకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు తెలిపారు. మామునూరులోని పోలీస్ శిక్షణ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఆర్మీ నిపుణులచే క్యాడెట్లకు డ్రోన్ పరిజ్ఞానం, వాటి వినియోగం, ఆధునిక సాంకేతిక అంశాలపై పది రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ శిబిరం ఆగస్టు 16వ తేదీ వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం వివిధ రంగాల్లో కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇలాంటి శిక్షణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని డాక్టర్ అరుణ డి.హెచ్. రావు పేర్కొన్నారు. ఎంపికైన క్యాడెట్లు శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, భవిష్యత్తులో ఉన్నతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపికపై కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రటరీ వినయ్ కుమార్, ఓజీఏ, ఎగ్జిబిషన్స్ సొసైటీ హైదరాబాద్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కెప్టెన్ డాక్టర్ సదానందం పాల్గొన్నారు.

# పెద్ది కుటుంబానికి పెద్ద సాయం

₹ 2.25 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించిన కేసీఆర్

## పిల్లల చదువు, కుటుంబ బాధ్యతలు పార్టీదే

### ఆదివారం నల్లబెల్లి రానున్న కేసీఆర్




**ఉద్యమ సహచరుడు...**

తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో చురుగ్గా పనిచేశారని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో తనతో కలిసి పనిచేసిన పెద్ది పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఇకపై పెద్ది కుటుంబ సంక్షేమంతో పాటు పిల్లల చదువుల బాధ్యతలను కూడా పార్టీనే చూసుకుంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం ప్రకటించే ముందు కేసీఆర్ వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. భవిష్యత్తులోనూ పెద్ది కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా నిలవాలని జిల్లా నాయకులకు కేసీఆర్ సూచించినట్లు వెల్లడించాయి.

**అక్షరశక్తి,వరంగల్:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరపున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన పెద్ది కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు కేసీఆర్‌ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్ది కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పెద్ది ఇద్దరు పిల్లల పేర్లపై చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ పేరుపై రూ.25 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నారు. భవిష్యత్తులో కూడా పెద్ది కుటుంబానికి, వారి పిల్లలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**పెద్ది కుటుంబాన్ని పరామర్శించనున్న కేసీఆర్....**

పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిచెందిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ స్వగ్రామమైన నల్లబెల్లికి రానున్నారు. ఆదివారం పెద్ది కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ లో కేటీఆర్, హరీశ్‌రావులతోనూ పెద్ది సుదర్శన్ రెడ్డికి సన్నిహిత అనుబంధం ఉంది. ఆయనకు తీవ్ర గుండెపోటు రాగానే హరీష్, కేటీఆర్ లు హన్మకొండ రావడం, అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ తరలించడం తో పాటు పెద్ది ని కాపాడుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, నర్సంపేట ప్రాంతంలో ఉద్యమానికి కీలకంగా పనిచేశారు. సౌమ్యుడు, వివాద రహితుడిగా పేరున్న ఆయన తెలంగాణ సాధన కోసం అనేక పోరాటాల్లో, ఉద్యమాల్లో పాల్గొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమ యాత్రకు భారీగా ప్రజలు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు తరలి రావడం ప్రజల మనసుల్లో పెద్ది ఉన్నస్థానం ఏంటో అందరికీ తెలిసింది.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండవు

## ఫోన్‌పే సీఈవో



**అక్షరశక్తి,న్యూఢిల్లీ:** భారతీయ వినియోగదారులకు యూపీఐ సేవలు ఎప్పటికీ ఉచితంగానే ఉంటాయని ఫోన్‌పే సీఈవో, సహ వ్యవస్థాపకుడు సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ ద్వారా లావాదేవీలు నిర్వహించే భారతీయ యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోమని ఆయన తెలిపారు. దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. చిన్న దుకాణాల నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు యూపీఐ చెల్లింపులు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. నగదు అవసరం లేకుండా మొబైల్ ఫోన్ ద్వారా వేగంగా, సులభంగా చెల్లింపులు చేసే అవకాశం ఉండటంతో ప్రజలు యూపీఐపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. యూపీఐ సేవలు ఉచితంగా కొనసాగడం వల్ల వినియోగదారులకు అదనపు ఆర్థిక భారం ఉండదని సమీర్ నిగమ్ పేర్కొన్నారు. దేశంలో డిజిటల్ చెల్లింపుల విస్తరణకు ఇది మరింత దోహదపడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.



# ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మార్క సునీల్

**అక్షరశక్తి,హనుమకొండ:** హనుమకొండ రెడ్డి కాలనికి చెందిన మార్క సునీల్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధిగా భాజపా ఓబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ నియమించారు. గతంలో అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్, హిందూవాహిని,భారతీయ జనతా యువమోర్చలో భాధ్యతలు నిర్వహించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

GUEST COLUMN

# సేవే పరమావధిగా...

## దేశానికే ఆదర్శంగా హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ







"మానవ సేవే మాధవ సేవ" అనే మహోన్నత సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిస్తూ, నిరుపేదలకు అండగా, రోగులకు ఆశాకిరణంగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షక సంస్థగా నిలుస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ – హనుమకొండ జిల్లా నేడు తన విశిష్ట సేవలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా మానవతా విలువలను, సేవా భావాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన సంస్థల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ప్రత్యేక స్థానం ఉంది. యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, పేదలు, నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, రోగులు తదితర అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవాలనే మహోన్నత లక్ష్యంతో ఈ సంస్థ శతాబ్దానికి పైగా మానవతా సేవలను కొనసాగిస్తోంది.

**వరంగల్‌లో రెడ్ క్రాస్ సేవలకు చారిత్రక శ్రీకారం**

వరంగల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సేవా ప్రస్థానానికి 197273 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా పనిచేసిన హెచ్.సి. సరీన్, ఐసీఎస్ సందర్శనతో శ్రీకారం చుట్టబడింది. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేలాది మంది ప్రజలకు ఆశాకిరణంగా, విశ్వసనీయ సేవా కేంద్రంగా ఎదిగింది.

1973లో రెడ్ క్రాస్ ప్రాంగణంలోనే కుష్టు (లెప్రసీ) ప్రధాన కార్యాలయం ఏర్పాటైంది. దివంగత డాక్టర్ డి. సంపత్ రాజారాం కార్యదర్శిగా సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

**మదర్ తెరెసా సందర్శన – చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం**

1988 ఫిబ్రవరి 21న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ తెరెసా, అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కుముద్‌బెన్ జోషి గారితో కలిసి వరంగల్ రెడ్ క్రాస్‌ను సందర్శించడం సంస్థ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.

ఆ చారిత్రక సందర్శనకు గుర్తుగా రెడ్ క్రాస్ ప్రాంగణంలో స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం విశేషం.

**బ్లడ్ సెంటర్ స్థాపన – ప్రాణదాతల సేవకు మరో మైలురాయి**

ప్రజలకు రక్తం అవసరం పెరుగుతున్న నేపథ్యంలో అప్పటి జిల్లా కలెక్టర్, ఐఆర్సీఎస్ అధ్యక్షులు కె. ప్రభాకర్ రెడ్డి, ఐఏఎస్ హయాంలో 2000 సంవత్సరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టబడింది.

2002 జూన్ 3న రెడ్ క్రాస్ సొసైటీ నూతన భవనానికి శంకుస్థాపన జరిగింది. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉపాధ్యక్షులు కె. దేవానంద్, ఐఏఎస్ నిధులు అందించగా, ఆర్‌ఈసీ ఇంజనీర్ కె. సత్యనారాయణరావు, ప్రొఫెసర్ ఎం. పాండురంగా రావు నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

అనంతరం అప్పటి ఐఆర్సీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోలా రాజ్యలక్ష్మి బ్లడ్ బ్యాంకు నిర్వహణకు అవసరమైన పరికరాలను సమకూర్చారు.

2002 డిసెంబర్ 30న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డాక్టర్ సి. రంగరాజన్ రెడ్ క్రాస్ భవనాన్ని, డాక్టర్ హరిప్రియ రంగరాజన్ బ్లడ్ బ్యాంకును ప్రారంభించారు.

**గవర్నర్ల సందర్శనలు – రెడ్ క్రాస్ సేవలకు లభించిన గౌరవం**

హనుమకొండ రెడ్ క్రాస్ సేవలకు రాష్ట్ర గవర్నర్ల నుంచి లభించిన గుర్తింపు సంస్థ సేవా ప్రస్థానంలో ప్రత్యేక అధ్యాయం.

2019 డిసెంబర్ 9న తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ తలసేమియా కేంద్రం విస్తరణ భవనానికి శంకుస్థాపన చేశారు.

2024 ఆగస్టు 28న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తలసేమియా భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు.

అలాగే 2026 జూలై 9న తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా తలసేమియా చిన్నారుల అటెండెంట్ల కోసం ఏర్పాటు చేయనున్న ప్రత్యేక పేరెంట్స్ లాంజ్‌కు శంకుస్థాపన చేశారు.

ఈ వరుస కార్యక్రమాలు హనుమకొండ రెడ్ క్రాస్ సేవలపై ఉన్న విశ్వాసానికి, గుర్తింపుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**తలసేమియా, సికిల్ సెల్ చిన్నారులకు ప్రభుత్వం అండ – ఆగస్టు 15 నుంచి పెన్షన్**

తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు మరియు వారి కుటుంబాలకు అండగా నిలిచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం చారిత్రాత్మకమైనది.

ప్రతి నెల రక్తం అవసరమయ్యే తలసేమియా, సికిల్ సెల్ చిన్నారుల కుటుంబాలపై ఆర్థిక భారాలు తీవ్ర ప్రభావం చూపుతుంటాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 15, 2026 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తలసేమియా, సికిల్ సెల్ చిన్నారులకు పెన్షన్ సౌకర్యాన్ని అమలు చేయడం వారికి, వారి కుటుంబాలకు ఎంతో భరోసా కలిగించే నిర్ణయం.

ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, తలసేమియా మరియు సికిల్ సెల్ చిన్నారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న మానవతా దృక్పథానికి ప్రతీకగా నిలుస్తోంది.

ఈ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం, రాజ్యసభసభ్యులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు అందరికీ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

**ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

తలసేమియా, సికిల్ సెల్ చిన్నారులకు ప్రభుత్వ పథకాలు, పెన్షన్, వైద్య సహాయం, రక్తం, ఇతర అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయనుంది.

ప్రభుత్వ సహాయం అర్హులైన ప్రతి చిన్నారికి చేరేలా, వారికి అవసరమైన సమాచారం మరియు మార్గదర్శకత్వం అందేలా ఈ హెల్ప్ డెస్క్ కీలకంగా పని చేయనుంది.

"ఏ అర్హుడూ ప్రభుత్వ సహాయానికి దూరం కాకూడదు" అనే లక్ష్యంతో ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని రెడ్ క్రాస్ భావిస్తోంది.

**9 వేల మంది సభ్యులతో ప్రజల భాగస్వామ్యం**

ప్రస్తుతం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి దాదాపు 9,000 మంది సభ్యులు ఉండటం ప్రజల్లో సంస్థపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం.

ప్రజాస్వామ్య పద్ధతిలో పాలక మండలి ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, విపత్తు సహాయక చర్యలు తదితర రంగాల్లో హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్రంలోనే అత్యంత చురుకైన జిల్లాల్లో ఒకటిగా నిలుస్తోంది.

తలసేమియా, సికిల్ సెల్ చిన్నారులకు నిరంతర రక్త, వైద్య సహాయం

ప్రతి నెల రక్తం అవసరమయ్యే తలసేమియా, సికిల్ సెల్ చిన్నారులకు అవసరమైన రక్తాన్ని సమకూర్చడం, వైద్య సహాయం అందించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవలను రెడ్ క్రాస్ నిరంతరం కొనసాగిస్తోంది.

వారికి మెరుగైన వైద్య సహాయం అందించేందుకు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తూ, చిన్నారుల కుటుంబాలకు మానసిక, సామాజిక అండగా కూడా నిలుస్తోంది.

**వృద్ధులకు "ప్రణామ్" – ఆత్మీయతతో కూడిన సేవ**

వయోవృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రణామ్" కార్యక్రమం ద్వారా ఆరోగ్య సేవలు, వైద్య సలహాలు, సామాజిక భద్రత, ఆత్మీయ సహకారం అందిస్తూ వృద్ధుల సంక్షేమానికి రెడ్ క్రాస్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది.

**అనాథ పిల్లలకు ఉచిత వసతి, విద్యా సహాయం**

బోగవెల్లి రాజేశ్వర్ రావు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఉచిత వసతి, విద్యా సహాయం, సంరక్షణ అందిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది.

**పేదలకు అందుబాటులో జనరిక్ మెడిసిన్ సేవలు**

తక్కువ ధరల్లో నాణ్యమైన జనరిక్ మందులను అందించడం ద్వారా పేద కుటుంబాల వైద్య వ్యయాన్ని తగ్గించడంలో రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోంది.

**మహిళా సాధికారతకు కుట్టు శిక్షణ**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కుట్టు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారికి నైపుణ్యాలను అందించడంతో పాటు అనేక కుటుంబాలకు ఉపాధి అవకాశాలను చూపిస్తోంది.

**విపత్తుల సమయంలో ముందుండే మానవతా సంస్థ**

వరదలు, అగ్నిప్రమాదాలు, తుఫానులు, ఇతర ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సేవకులు తక్షణమే స్పందిస్తూ ఆహారం, దుస్తులు, మందులు, అత్యవసర సహాయం అందిస్తున్నారు.

బాధితుల వద్దకు వెంటనే చేరుకుని అండగా నిలవడం రెడ్ క్రాస్ సేవా స్ఫూర్తికి నిదర్శనం.

**జూనియర్, యూత్ రెడ్ క్రాస్ – సేవా భావానికి పునాది**

పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ సమాజ సేవకులను తీర్చిదిద్దుతోంది.

**సీనియర్ సిటిజన్స్ క్లినిక్, ల్యాబ్ సేవలు**

వృద్ధులు, పేదలు, అవసరమైన వారికి అందుబాటులో ఉండే విధంగా క్లినిక్, ల్యాబ్ సేవలను అందిస్తూ తక్కువ ఖర్చుతో ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తోంది.

**24 గంటల బ్లడ్ సెంటర్ – వేలాది ప్రాణాలకు ప్రాణదాత**

హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ 24 గంటలూ సేవలందిస్తూ అత్యవసర పరిస్థితుల్లో వేలాది మంది రోగులకు ప్రాణదాతగా నిలుస్తోంది.

జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహిస్తోంది. రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు, వైద్య సిబ్బంది, ప్రజల సహకారంతో బ్లడ్ సెంటర్ నిరంతర సేవలను అందిస్తోంది.

ఈ సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ చేతుల మీదుగా పలు అవార్డులు అందుకోవడం హనుమకొండ రెడ్ క్రాస్‌కు గర్వకారణం.

**నూతన సదుపాయాలతో సేవలకు మరింత విస్తరణ**

తలసేమియా వార్డు, ఆధునిక మీటింగ్ హాల్, బ్లడ్ డొనేషన్ హాల్, పరిపాలనా భవనం తదితర నూతన సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా సంస్థ తన సేవల పరిధిని మరింత విస్తరించింది.

ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ ముందుకు సాగుతోంది.

**భవిష్యత్ కార్యాచరణ – మరిన్ని సేవలు, మరింత విస్తరణ**

**తలసేమియా చిన్నారులకు డైనింగ్ హాల్**

వరంగల్ మహానగర పాలక సంస్థ సహకారంతో తలసేమియా చిన్నారుల కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టనుంది.

**వృద్ధాశ్రమం ఏర్పాటు**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని సోమిడి ప్రాంతంలో ప్రభుత్వ సహకారంతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తోంది.

**పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్**

పరకాల నియోజకవర్గ కేంద్రంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేసి, పరకాల పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర రక్త సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

**సమిష్టి కృషితో విజయపథంలో హనుమకొండ రెడ్ క్రాస్**

హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ విజయానికి జిల్లా పాలక మండలి సభ్యులు, జిల్లా పరిపాలన, ప్రజాప్రతినిధులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, రెడ్ క్రాస్ సిబ్బంది, వైద్య నిపుణులు, శాశ్వత సభ్యులు, రక్తదాతలు, ప్రజల సమిష్టి కృషి ప్రధాన బలం.

ప్రతి సేవా కార్యక్రమం వెనుక ఒక దాత, ఒక రక్తదాత, ఒక స్వచ్ఛంద సేవకుడు, ఒక వైద్య నిపుణుడు, ఒక ఉద్యోగి, ఒక ప్రజాప్రతినిధి, ఒక సేవాభిమాని ఉన్నారు. వారి సహకారమే రెడ్ క్రాస్ సేవా ప్రస్థానానికి నిజమైన బలం.

**మానవత్వమే మతం – సేవే పరమోన్నత ధర్మం**

"సేవే పరమోన్నత ధర్మం – మానవత్వమే మతం" అనే స్ఫూర్తితో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తన సేవా ప్రస్థానాన్ని మరింత విస్తరించుకుంటూ ముందుకు సాగుతోంది.

నిరుపేదలకు అండగా, రోగులకు ఆశాకిరణంగా, తలసేమియా మరియు సికిల్ సెల్ చిన్నారులకు ఆత్మీయ సహాయకురాలిగా, వృద్ధులకు భరోసాగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షక సంస్థగా రెడ్ క్రాస్ తన మానవతా సేవలను మరింత విస్తృతం చేస్తోంది.

**"రక్తదానం – మహాదానం...**
**మానవ సేవ – మహోన్నత సేవ..."**

అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, రక్తదానం చేయాలని, సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ – హనుమకొండ జిల్లా పిలుపునిస్తోంది.



- ఇ.వి. శ్రీనివాస్ రావు
ఐఆర్సీఎస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు

GUEST COLUMN

# గ్రంథాలయాల్లో డిజిటల్ పరిరక్షణ వ్యూహాలు, పద్ధతులు

**నేడు డిజిటల్ సమాచార విస్తరణతో జ్ఞాన పరిరక్షణకు కొత్త సవాలు ఏర్పడింది. కాగితపు పుస్తకం సరైన పరిస్థితుల్లో దశాబ్దాలు, శతాబ్దాలు నిలిచే అవకాశం ఉంది. కానీ డిజిటల్ ఫైల్ భౌతికంగా నశించకపోయినా సాంకేతికంగా చదవలేని స్థితికి చేరుకోవచ్చు. కంప్యూటర్ హార్డ్‌వేర్ మార్పు, సాఫ్ట్‌వేర్ పాతబడటం, ఫైల్ ఫార్మాట్ల పరిణామం, నిల్వ మాధ్యమాల వైఫల్యం, డేటా అవినీతి, సైబర్ దాడులు, సంస్థాగత నిర్లక్ష్యం వంటి అనేక కారణాల వల్ల డిజిటల్ వారసత్వం ప్రమాదంలో పడుతుంది. అందువల్ల డిజిటల్ పరిరక్షణ అనేది కేవలం బ్యాకప్ తీసుకోవడం కాదు; భవిష్యత్ తరాలు డిజిటల్ సమాచారాన్ని అర్థవంతంగా ఉపయోగించగలిగేలా దాని బిట్ స్థాయి సమాచారాన్ని, సందర్భాన్ని, ప్రామాణికతను, నిర్మాణాన్ని కాపాడే నిరంతర ప్రక్రియ.**



డిజిటల్ పరిరక్షణకు మొదటి వ్యూహం సమగ్ర డిజిటల్ పరిరక్షణ విధానాన్ని రూపొందించడం. ఒక గ్రంథాలయం లేదా ఆర్కైవ్ ఏ రకమైన డిజిటల్ వనరులను పరిరక్షించాలి, వాటికి ఏ స్థాయి ప్రాధాన్యత ఇవ్వాలి, ఎంతకాలం భద్రపరచాలి, ఎలాంటి నిల్వ వ్యవస్థను ఉపయోగించాలి, ఎవరు బాధ్యత వహించాలి, ఏ సందర్భంలో డేటాను ఇతర ఫార్మాట్‌కు మార్చాలి వంటి అంశాలను ముందుగానే నిర్ణయించాలి. విధానం లేకుండా నిర్వహించే పరిరక్షణ సాధారణంగా వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు మారినప్పుడు జ్ఞాన పరిరక్షణలో అంతరాయం ఏర్పడుతుంది.

డిజిటల్ పరిరక్షణలో అత్యంత ప్రాముఖ్యమైన అంతర్జాతీయ నమూనాలలో ఓపెన్ ఆర్కైవల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఓఏఐఎస్), ఒకటి. ఇది డిజిటల్ సమాచారాన్ని స్వీకరించడం, భద్రపరచడం, నిర్వహించడం, వినియోగదారులకు అందించడం వంటి ప్రక్రియలను వ్యవస్థీకృతంగా ఆలోచించడానికి సహాయపడుతుంది. ఈ నమూనా డిజిటల్ పరిరక్షణను ఒకసారి చేసే చర్యగా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా చూడాలని సూచిస్తుంది.

డిజిటల్ ఫైళ్ల పరిరక్షణలో ఫైల్ ఫార్మాట్ ఎంపిక కీలకం. కొన్ని ఫార్మాట్లు నిర్దిష్ట సాఫ్ట్‌వేర్ లేదా సంస్థపై ఆధారపడుతుంటే, మరికొన్ని విస్తృతంగా ఉపయోగించబడే ప్రమాణీకృత ఫార్మాట్లు కావచ్చు. దీర్ఘకాలిక పరిరక్షణకు వీలైనంత వరకు ఓపెన్, డాక్యుమెంటెడ్, విస్తృతంగా ఉపయోగించే ఫార్మాట్లను ఎంపిక చేయడం ప్రయోజనకరం. ఉదాహరణకు పత్రాల కోసం పీడీఎఫ్/ఏ, చిత్రాల కోసం టీఐఎఫ్ఎఫ్, నిర్మిత డేటా కోసం సిఎస్‌వీ వంటి ఫార్మాట్లు కొన్ని సందర్భాల్లో పరిరక్షణకు అనుకూలంగా ఉంటాయి. అయితే ఏ ఫార్మాట్‌ను ఎంచుకోవాలన్నది వనరుల స్వభావం, వినియోగ అవసరాలు, సాంకేతిక వాతావరణం ఆధారంగా నిర్ణయించాలి.



**- డాక్టర్.బి.జగదీష్,**
లైబ్రేరియన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ములుగు, ములుగు జిల్లా, తెలంగాణ.

ఫార్మాట్ మైగ్రేషన్ మరో ముఖ్యమైన వ్యూహం. ఒక డిజిటల్ ఫైల్‌ను పాత లేదా ప్రమాదంలో ఉన్న ఫార్మాట్ నుంచి భవిష్యత్తులో ఉపయోగించగలిగే కొత్త ఫార్మాట్‌కు మార్చడాన్ని మైగ్రేషన్ అంటారు. ఉదాహరణకు పాత సాఫ్ట్‌వేర్ ద్వారా మాత్రమే తెరవగలిగే ఫైల్‌ను భవిష్యత్తులో విస్తృతంగా ఉపయోగించగలిగే ప్రమాణీకృత ఫార్మాట్‌కు మార్చవచ్చు. అయితే మైగ్రేషన్‌లో సమాచారం లేదా నిర్మాణం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ప్రతి మార్పును నమోదు చేసి, అసలు ఫైల్‌ను సాధ్యమైనంతవరకు సంరక్షించడం అవసరం.

మరో వ్యూహం ఎమ్యులేషన్. ఇందులో పాత కంప్యూటింగ్ వాతావరణాన్ని కొత్త సాంకేతిక వాతావరణంలో అనుకరించి పాత సాఫ్ట్‌వేర్ లేదా ఫైల్‌ను ఉపయోగించగలిగేలా చేస్తారు. సంక్లిష్టమైన ఇంటరాక్టివ్ డిజిటల్ వనరులు, పాత కంప్యూటర్ గేమ్స్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో రూపొందించిన పరిశోధనా వస్తువులు వంటి వాటికి ఎమ్యులేషన్ ఉపయోగకరంగా ఉండవచ్చు. మైగ్రేషన్‌లో అసలు వాతావరణం మారిపోతే, ఎమ్యులేషన్ ద్వారా అసలు ప్రవర్తనను కాపాడే అవకాశం ఉంటుంది.

డిజిటల్ పరిరక్షణలో మూడు కాపీల వ్యూహం, భౌగోళికంగా వేర్వేరు ప్రదేశాల్లో నిల్వ, నిరంతర సమగ్రత తనిఖీలు కీలకం. ఒకే నిల్వ పరికరంలో డేటాను ఉంచడం అత్యంత ప్రమాదకరం. అగ్ని ప్రమాదం, వరద, హార్డ్‌వేర్ వైఫల్యం, మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల మొత్తం డేటా నష్టపోవచ్చు. అందువల్ల బహుళ కాపీలు, వేర్వేరు నిల్వ మాధ్యమాలు, వేర్వేరు భౌగోళిక ప్రదేశాలు వంటి పద్ధతులు అనుసరించాలి. డేటా కాపీ సృష్టించడం మాత్రమే కాకుండా ఆ కాపీ నిజంగా అసలు డేటాతో సమానంగా ఉందో, లేదో తనిఖీ చేయడానికి చెక్‌సమ్‌లు, హ్యాష్ విలువలు వంటి సాంకేతిక పద్ధతులను ఉపయోగించాలి.

డిజిటల్ పరిరక్షణలో మెటాడేటా ప్రాణాధారం వంటిది. ఫైల్ పేరు మాత్రమే భవిష్యత్ వినియోగానికి సరిపోదు. ఫైల్ ఎవరు సృష్టించారు, ఎప్పుడు సృష్టించారు, ఏ పరికరంతో సృష్టించారు, ఏ ఫార్మాట్‌లో ఉంది, ఏ మార్పులు జరిగాయి, ఎక్కడి నుంచి వచ్చింది, దాని ప్రామాణికతను ఎలా నిర్ధారించారు వంటి వివరాలను నమోదు చేయాలి. ప్రిజర్వేషన్ మెటాడేటా: ఇంప్లిమెంటేషన్ స్ట్రాటజీస్, అంటే ప్రిజర్వేషన్ మెటాడేటా: ఇంప్లిమెంటేషన్ స్ట్రాటజీస్ (ప్రీమిస్), డిజిటల్ పరిరక్షణకు అవసరమైన మెటాడేటా అంశాలను నిర్వహించడానికి విస్తృతంగా ఉపయోగించే ప్రమాణంగా ఉంది.

డిజిటల్ ఆబ్జెక్ట్‌ల ప్రామాణికతను కాపాడటం కూడా అత్యవసరం. ఒక ఫైల్ భవిష్యత్తులో మార్పులకు గురైనప్పుడు అది అసలు ఫైల్‌నేనా, ఎవరు మార్పు చేశారు, ఎప్పుడు చేశారు, ఏ ప్రక్రియ ద్వారా చేశారు అనే వివరాలు నమోదు కావాలి. దీనికోసం ఆడిట్ ట్రైల్స్, సంస్కరణ నియంత్రణ, స్థిరమైన గుర్తింపులు, హ్యాష్ విలువలు వంటి పద్ధతులు ఉపయోగించవచ్చు. డిజిటల్ పరిరక్షణలో విశ్వసనీయత కేవలం ఫైల్‌ను కాపాడటంతో రాదు; దాని చరిత్రను కూడా కాపాడాలి.

సైబర్ భద్రత డిజిటల్ పరిరక్షణలో కొత్తగా కాకుండా అంతర్భాగంగా చూడాలి. రాన్సమ్‌వేర్ దాడులు, అనధికార ప్రాప్యత, డేటా తొలగింపు, ఖాతాల దుర్వినియోగం వంటి ప్రమాదాలు డిజిటల్ వారసత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలవు. అందువల్ల ప్రాప్యత నియంత్రణ, బహుళస్థాయి ధృవీకరణ, నెట్‌వర్క్ భద్రత, ఆఫ్‌లైన్ బ్యాకప్‌లు, నిరంతర పర్యవేక్షణ, విపత్తు పునరుద్ధరణ ప్రణాళికలు అవసరం.

డిజిటల్ పరిరక్షణకు మానవ వనరులు కూడా అంతే అవసరం. అధునాతన సాంకేతిక మౌలిక వసతులు ఉన్నా వాటిని నిర్వహించగల నైపుణ్యం లేకపోతే వ్యవస్థ విఫలమవుతుంది. గ్రంథాలయ శాస్త్రవేత్తలు డిజిటల్ క్యూరేషన్, మెటాడేటా, డేటా నిర్వహణ, ఫైల్ ఫార్మాట్లు, పరిరక్షణ ప్రమాణాలు, డిజిటల్ హక్కులు, సైబర్ భద్రత వంటి అంశాల్లో నిరంతర శిక్షణ పొందాలి.

డిజిటల్ పరిరక్షణకు తుది లక్ష్యం గతాన్ని కేవలం నిల్వ చేయడం కాదు; భవిష్యత్తుకు అర్థవంతమైన సమాచారాన్ని అందించడం. అందుకే డిజిటల్ పరిరక్షణ ఒక సాంకేతిక ప్రాజెక్టు కంటే ఎక్కువ. అది సంస్థాగత విధానం, సాంకేతిక మౌలిక వసతులు, నైపుణ్యాలు, చట్టపరమైన అవగాహన, ఆర్థిక స్థిరత్వం, నైతిక బాధ్యతల సమన్వయం. ఒక గ్రంథాలయం డిజిటల్ సమాచారాన్ని ఈ దృక్పథంతో నిర్వహించినప్పుడే నేటి డిజిటల్ రికార్డు రేపటి చారిత్రక ఆధారంగా నిలుస్తుంది.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.